

విజయతిలకం : జైనథ్: లేకర్ వాడలో ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్నకు తిలకం దిద్దుతున్న మహిళలు



అమ్మా కారు గుర్తు మనది..: నిర్మల్‌లోని గాజులపేటలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



అయ్యా ఓటు నాకే..: నేరడిగొండ: తేజాపూర్‌లో శతాధిక వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి జాదవ్ అనిల్

# 'జన'హోరు.. ప్రచార జోరు

- దూకుడు పెంచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు
- ఇంటింటికీ వెళ్తున్న శ్రేణులు
- ప్రభుత్వ పథకాలు, మ్యానిఫెస్టోపై చర్చ
- కారు గుర్తుకు ఓటేయాలంటూ అభ్యర్థన
- కేసీఆర్‌నే సీఎం చేసుకుందామంటూ పిలుపు

**ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో** బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. రెండు జిల్లాల్లోని ఐదు నియోజకవర్గాల్లో ప్రతి గ్రామానికి అభ్యర్థులు వెళ్తున్నారు. కారు గుర్తుకు ఓటేసి, బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతున్నారు. ప్రభుత్వ పథకాలు, పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తున్నారు. ప్రతిపక్షాల తీరును ఎండగడుతున్నారు. అభివృద్ధి, సంక్షేమం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, మరోసారి ఆయనను గెలిపించుకుందామని పిలుపునిస్తున్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. బొట్టుపెట్టి, మంగళహారతులతో స్వాగతం పలుకుతున్నారు. ర్యాలీల్లో నృత్యాలు చేస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. సోమవారం కూడా ఆదిలాబాద్ నియోజకవర్గంలోని బేల, జైనథ్ మండలాల్లో అభ్యర్థి జోగు రామన్న, తాంసి, నేరడిగొండ, గుడిహత్నూర్ మండలాల్లో బోథ్ నియోజకవర్గ అభ్యర్థి అనిల్ జాదవ్, ఉట్నూర్, ఇంద్రవెల్లి మండలాల్లో ఖానాపూర్ అభ్యర్థి జాన్సన్ నాయక్ , నిర్మల్ పట్టణంలోని పలు కాలనీల్లో నిర్మల్ నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ముథోల్ నియోజకవర్గంలోని తానూర్ మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.



గులాబీ బండి: తానూర్: జవులా(కే) రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



అవ్వా ఓటు నాకే..: జైనథ్: సాంగ్వీలో వృద్ధురాలిని తనకే ఓటేయాలని కోరుతున్న ఆదిలాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్న



కారు గుర్తు మనది: ముథోల్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకురాలు రమాదేవి



నేనూ ఇటుకలు మోస్తా..: ఆదిలాబాద్ పట్టణంలో ఇటుకలు మోస్తూ కూలీల ఓట్లడుగుతున్న మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బండారి సతీశ్



ఇంద్రవెల్లి: సమావేశంలో మాట్లాడుతున్న జాన్సన్ నాయక్



డ్యాన్స్ భళా: నేరడిగొండ: రాజులతండాలో నృత్యాలతో బీఆర్ఎస్ అభ్యర్థికి స్వాగతం పలుకుతున్న మహిళలు



కారు గుర్తుకు ఓటెయ్యండి : లోకేశ్వరం మండలంలో ప్రచారం చేస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్